


WWW.VIJAYAKERATAM.COM RNI: APTEL/2010/34724

తెలుగు దినపత్రిక

# విజయకెరటం

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY




సెప్టెంబర్ 2 బుధవారం 2026 | సంపుటి : 18 | సంచిక : 210 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

WEDNESDAY SEPTEMBER 2 2026 | VOL:18 | ISSUE: 210 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:MD. MaKsood Ahmed

## ఆర్టీసీ భూముల్లో ఇందిరమ్మ ఇండ్లు కడితే తప్పేంటి..? : మంత్రి పొన్నం ప్రభాకర్



ఆర్టీసీ భూముల్లో ఇందిరమ్మ ఇండ్లు కడితే తప్పేంటి.. మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మీడియా సమావేశంలో ఆర్టీసీ స్థలాల విషయంలో గందరగోళం ఉంది.. విభజన చట్టాన్ని వ్యతిరేకించి ఇందిరమ్మ ఇండ్లకు ఇస్తున్నారని ఓ రిపోర్టర్ మంత్రి పొన్నంను ప్రశ్నించాడు. దీనికి మంత్రి పొన్నం స్పందిస్తూ.. తెలంగాణలో ఉండి విభజన చట్టం ఇంకేముంది.. ఆర్టీసీ వందల ఎకరాలు తీసుకుంటున్నపుడు ప్రభుత్వం అడిగితే 5-10 ఎకరాలు ఇవ్వొద్దా..? అందులో తప్పేముందన్నారు.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండిమేం ప్రభుత్వం తరపున కొత్త టర్మినల్స్ కోసమో లేదంటే అనేక సందర్భాల్లో తీసుకుంటున్నం. ఇవన్నీ స్థలాలు ప్రభుత్వాలవే.. ఆర్టీసీ వేరే కాదు..? ఆర్టీసీ కూడా ప్రభుత్వమేనన్నారు. మేం గతంలో ఉపాధి ఒక దగ్గర, ఇల్లు ఒక దగ్గర వాడు పోతలేదని చెప్పి ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గానికి రివ్యూ పెట్టుకొని తీసుకున్నం. దాంట్లో ఎక్కడా పొరపాటు లేదు.. ఆర్టీసీ తరపున మేం వందల ఎకరాలు ప్రభుత్వం తరపున తీసుకుంటున్నం. అందుకు సంబంధించి ఎలాంటి సమస్య లేని స్థలాన్ని ఇస్తున్నం. అది కూడా పేదల ఇండ్లకు దీని మీద ఏమన్నా డిఫరెంట్ ఒపీనియన్ ఉంటే మార్చుకోవాలని కోరుతున్నాన న్నారు. ఎందుకంటే కొంత మంది దాని మీద ఊరికే రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నరు. వాళ్లు ఆంధ్రాకు బెనిఫిట్ చేయాలని చూస్తున్నరా..? ఏమో తెలియదు.. కానీ ఏం పేదలు ఇల్లు కట్టుకుంటే తప్పేముందంటూ చెప్పుకొచ్చారు.

## కూతురి వ్యాఖ్యల దుమారం: అధిష్ఠానం పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి పయనమైన కొండా సురేఖ

**రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొండా సుస్మిత**

**సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ**

**ఇప్పటికే మల్లు రవికి వివరణ ఇచ్చిన కొండా సురేఖ**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖ అంశం ఉత్కంఠను రేపుతున్న సంగతి తెలిసిందే. తాజా పరిణామాల నేపథ్యంలో సురేఖ హుటాహుటిన ఢిల్లీకి పయనమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుంచి వచ్చిన అత్యవసర పిలుపు

(మిగతా 2వ పేజీలో..)

# హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు.. ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

**హైదరాబాద్‌లో లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీల క్యాంపస్‌లు**

**భారత్‌లో తొలిసారిగా హైదరాబాద్‌లోనే వాటి ఏర్పాటు**

**గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వ చర్యలు**

**హార్వర్డ్ వర్సిటీ సైతం కోర్సులు అందించేందుకు ఆసక్తి**

**సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ఫలితంగా కుదిరిన ఒప్పందాలు**

హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బ్రిటన్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికాలోని బోస్టన్‌కు చెందిన 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ' తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి. ఈ రెండు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని

(మిగతా 2వ పేజీలో..)



## పాక్ ప్రధాని ముందే ఉగ్రవాదంపై మోదీ కీలక వ్యాఖ్యలు..!

**ఎస్‌సీఓ వేదికగా ఉగ్రవాదంపై మోదీ ప్రసంగం**

**ఉగ్రవాదానికి డబుల్ స్టాండర్డ్స్ ఉండకూడదని స్పష్టీకరణ**

**టెర్రరిజాన్ని విధానంగా వాడే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలని పిలుపు**

**పాక్ ప్రధాని షరీఫ్ సమక్షంలోనే మోదీ ఘాటు వ్యాఖ్యలు**



ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని విధానంగా ఉపయోగించే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలని అన్నారు.

(మిగతా 2వ పేజీలో..)

## ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై అభాండాలు వేయడం సరికాదు: బండి సంజయ్

**తన నియోజకవర్గానికి కేటాయించిన నిధుల్లో 94.1 శాతానికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయన్న సంజయ్**

**ఏకపక్ష నివేదికలు ఇవ్వడం సరికాదని వ్యాఖ్య**

**క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని హితవు**



ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంలో పార్లమెంట్ సభ్యులు తీవ్రంగా వెనుకబడ్డారంటూ 'ఎంపవర్డ్ ఇండియన్' సంస్థ విడుదల చేసిన నివేదిక సత్యదూరమని, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఎంపీ ల్యాడ్స్ నిధుల

(మిగతా 2వ పేజీలో..)

## హైకోర్టులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు భారీ ఊరట

**శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్స్ కేసులో రంగనాథ్‌ను కమిషనర్‌గా తొలగించాలన్న సింగిల్ బెంచ్**

**సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సవాల్ చేసిన రంగనాథ్**

**విచారణ చేపట్టి, సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు డివిజన్ బెంచ్**

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. రంగనాథ్‌ను కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేసింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, లోతుకుంట గ్రామంలోని సర్వే నెంబర్లు 1, 2లలో ఉన్న సుమారు 40 ఎకరాల భూమిలో ఈ నెల 17న అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ఈ చర్యను సవాలు చేస్తూ శాంతా

(మిగతా 2వ పేజీలో..)



## బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం: మొగల్తూరులో చంద్రబాబు



**మొగల్తూరులో చంద్రబాబు సభ**

**పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి**

**మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, డ్వాక్రా సంఘాలకు ప్రోత్సాహం అందిస్తామని హామీ**

**నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే తన ఆశయమని స్పష్టీకరణ**

**పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా**

"గత పాలకులు బటన్ నొక్కి చేతులు దులుపుకొన్నారు, రోడ్ల నిండా గుంతలు పెట్టారు. కానీ మేం అలా కాదు.. ప్రతి అవ్వాతాత ఇంటికి వచ్చి వారికి

(మిగతా 4వ పేజీలో..)

## సింధు జలాల వివాదం.. నీటిని ఆయుధంగా వాడొద్దన్న పాకిస్థాన్ ప్రధాని

**ఎస్‌సీఓ సదస్సులో సింధు జలాల ఒప్పందంపై పాక్ ప్రధాని ప్రస్తావన**

**నీటిని రాజకీయ ఆయుధంగా వాడరాదని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్య**

**హేగ్ మధ్యవర్తిత్వ కోర్టు తీర్పును తీవ్రంగా వ్యతిరేకించిన భారత్**

**పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఒప్పందాన్ని నిలిపివేసినట్లు స్పష్టం చేసిన ఇండియా**



షాంఘై సహకార సంస్థ (ఎస్-సీఓ) శిఖరాగ్ర సదస్సు వేదికగా భారత్-పాకిస్థాన్ మధ్య సింధు జలాల ఒప్పందం

(మిగతా 4వ పేజీలో..)

విజయకేరటం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# యువత నిరసనలో కొత్త గొంతుక : నేహా బోరా

(విజయకెరటం ప్రతినిధి- హైదరాబాద్)

భారతదేశ విద్యా వ్యవస్థలో పేపర్ లీక్స్, అవకతవకలు, జవాబుదారీతనం లేకపోవడం వంటి సమస్యలపై యువత ఆగ్రహం పెరిగిన సమయంలో, ఒక యువతి జాతీయ స్థాయిలో దృష్టిని ఆకర్షించింది. ఆమె నేహా బోరా. జవాహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్‌యు)లో పీహెచ్‌డి చేస్తున్న ఈ విద్యార్థిని, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) జాతీయ అధ్యక్షురాలు. 2026లో ఢిల్లీ జంతర్ మంతర్‌లో జరిగిన విద్యార్థి ఉద్యమంలో ఆమె 23 రోజులు నిరాహార దీక్ష చేసి దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యారు.

నేపథ్యం, విద్య.

నేహా బోరా ఉత్తరాఖండ్‌లోని ఖటీమా ప్రాంతానికి చెందినవారు. ఆమె తండ్రి భారత సైన్యంలో పనిచేశారు. కాబట్టి, చిన్నతనంలో వివిధ నగరాల్లో తిరుగుతూ పెరిగారు. సిలిగురిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్కూలింగ్ పూర్తి చేసిన ఆమె, ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి బీఏ (సోషియాలజీ), అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ పూర్తి చేశారు. ప్రస్తుతం జేఎన్‌యులోని స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ ఎస్తటిక్స్‌లో పీహెచ్‌డి పరిశోధన చేస్తున్నారు. నేహా బోరా రంగస్థల కళాకారిణి కూడా. విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని ఐసాలో పెరిగి జాతీయ అధ్యక్ష పదవిని చేపట్టారు. ఐసా అనేది కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) లిబరేషన్‌తో అనుబంధం ఉన్న విద్యార్థి సంఘం.

జంతర్ మంతర్ ఉద్యమం.

2026లో నీట్ (యూజీ) పరీక్షల్లో పేపర్ లీక్, రద్దు, విద్యార్థుల ఆత్మహత్యలు వంటి సంఘటనలు దేశవ్యాప్తంగా ఆందోళనకు దారితీశాయి. కాక్రోచ్ జనతా పార్టీ (జేపీ) అనే వ్యంగ్య సామాజిక మాధ్యమ వేదిక ద్వారా ప్రారంభమైన ఈ ఉద్యమం ఢిల్లీ జంతర్ మంతర్‌లో పెద్ద ఉప్పెన గా మారింది. విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం కోసం డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు సమావేశమయ్యారు. ఈ ఉద్యమంలో నేహా బోరా కీలక పాత్ర పోషించారు. సోనమ్ వాంగ్‌చుక్, ఇతర ఐసా నాయకులతో కలిసి ఆమె 23 రోజులు నిరాహార దీక్ష చేశారు. దీక్ష ప్రారంభంలో 66 కిలోల బరువు ఉన్న ఆమె దాదాపు 7.5 కిలోలు తగ్గారు. రక్తపోటు, బ్లడ్ షుగర్ స్థాయిలు ప్రమాదకరంగా పడిపోయాయని వైద్యులు హెచ్చరించారు. అయినా ఆమె దీక్ష కొనసాగించారు. జూలై 20న పోలీసుల లాఠీచార్జ్, ఇతర సంఘటనల సమయంలో ఆమె ప్రసంగాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. "మా గాయాలే హింసకు సాక్ష్యం. అన్నీ గుర్తుంచుకుంటాం" అని ఆమె చెప్పిన మాటలు విద్యార్థి లోకాన్ని ప్రభావితం చేశాయి. ఈ ఉద్యమం ఫలితంగా జూలై చివర్లో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. ఉద్యమం విజయం సాధించిన తర్వాత ఆమె జరుపుకున్న సంబరాల వీడియో (నాట్యం చేస్తూ) కూడా చర్చనీయాంశమైంది.

తదుపరి కార్యకలాపాలు

ఉద్యమం తర్వాత కూడా నేహా బోరా చురుకుగా ఉన్నారు. దేశ వ్యాప్తంగా సభలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లో జరిగిన సభలో ఆమె పాల్గొన్నారు. బీహార్‌లో అరెస్టైన విద్యార్థుల విడుదల కోసం, జార్ఖండ్‌లో ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలపై జరుగుతున్న నిరసనల్లో పాల్గొన్నారు. ఆగస్టు 2026లో రాంచీలో అసెంబ్లీ వైపు నిరసన ర్యాలీ సందర్భంగా ఆమెపై సిరా దాడి జరిగింది. ఆమె "ఈ సిరాను గర్వంగా ధరిస్తాను. దీనితోనే భవిష్యత్తు రాస్తాం" అని స్పందించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆమె విద్యా వ్యవస్థలోని సమస్యలు వ్యవస్థాగతమైనవని, కేవలం శిక్షలు పెంచడం వల్ల పరిష్కారం కాదని, ఎన్ఈపీ-2020 పూర్తి రద్దు కావాలని వాదిస్తున్నారు. ప్రైవేటీకరణ, విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై కూడా ఆమె గొంతు వినిపిస్తున్నారు.

ప్రాధాన్యం

నేహా బోరా యువతలోని నిరాశ, ఆగ్రహాన్ని ప్రతిబింబించే గొంతుగా మారారు. +వల్గ ఉద్యమాల్లో ఆమె పాత్ర ముఖ్యమైంది. రంగస్థల నేపథ్యం, విద్యార్థి రాజకీయాల అనుభవం, నిర్భయత ఆమెను వేరు చేశాయి. కుటుంబం బీజేపీ మద్దతుదారులుగా ఉన్నప్పటికీ, ఆమె ఎంచుకున్న మార్గం వేరు. ఉద్యమం తర్వాత తల్లి వైఖరి మారినట్లు ఆమె చెప్పుకున్నారు. విద్యా వ్యవస్థలో మార్పుల కోసం పోరాడుతున్న యువతకు ఆమె ఒక ప్రతీకగా నిలుస్తున్నారు. ధైర్య సాహసాలతో పాటు వాక్చాతుర్యమున్న నేహా బోరా భవిష్యత్తులోనూ మంచి నేతగా ఎదుగుతారనే చర్చ దేశ వ్యాప్తంగా సాగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి నేహా బోరా లు దేశానికి చాలా అవసరం.

# హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు.. ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

మొదటి పేజీ తరువాయి)

'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం బ్రిటన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే, రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో, అధికారుల బృందం అగ్రరాజ్యంలో పర్యటించింది. ఈ పర్యటనల్లో భాగంగా నిర్వహించిన ఉన్నత స్థాయి చర్చలు సఫలీకృతం కావడంతో, ఈ ప్రఖ్యాత విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించాయి. వీటితో పాటు, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం సైతం తెలంగాణలో స్వల్పకాలిక 'ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు', విభిన్న కోర్సులను అందించేందుకు ఆసక్తి కనబరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలతో జరిపిన చర్చలు కూడా ఫలవంతమయ్యాయి. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు తెలంగాణతో భాగస్వామ్యం కావడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర యువత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా హైదరాబాద్?లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం కింద విదేశీ వర్సిటీలకు లభించిన వెసులుబాటును వినియోగించుకుంటూ, ఉన్నత విద్యా రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటోంది.

## బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం: మొగల్తూరులో చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి)

గౌరవంగా పెన్షన్ అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గంలోని మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన 'పేదల సేవలో ప్రజా వేదిక' కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిందని చంద్రబాబు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేసిన గత పాలకుల తీరును ఆయన తప్పుబట్టారు. ఇప్పుడు తాము నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి, పెంచిన పెన్షన్లను అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, 31 ఏళ్ల క్రితం ఇదే రోజు (సెప్టెంబరు 1) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశానని, అప్పటి నుంచి ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ల రూపంలో రూ.73,507 కోట్లు అందించామని, గత రెండేళ్లలో సంక్షేమ పథకాల కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.

### అభివృద్ధి, సాంకేతికతతో నవశకం

నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు కృష్ణా జలాలు అందించామని, శ్రీశైలం నుంచి మార్కాపురం వరకు నీళ్లు పారించడం తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రేపు గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించబోతున్నామని, గోదావరి నీటిని అనకాపల్లి, విశాఖ మీదుగా వంశధార వరకు తీసుకెళ్తామని ప్రకటించారు. గత పాలకులు పరిశ్రమలను తరిమేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని, విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ 'ట్రూ డౌన్' ద్వారా ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.5కే అందిస్తున్నామని, ప్రపంచ మార్కెట్లో ఏపీ ఆక్వా ఉత్పత్తులను అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తామని, ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లోనే ప్రభుత్వ సేవలు అందించే వ్యవస్థను రూపొందిస్తామని వెల్లడించారు. నర్సాపురం అభివృద్ధికి ఆక్వా కల్చర్ యూనివర్సిటీ, డంప్ యార్డు, డెల్టా ఆధునికీకరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఏకగ్రీవాలు వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనం రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమిదే విజయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే 'గొడ్డలి పార్టీ' స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఏకగ్రీవాలను వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనమని, గతంలో ప్రభుత్వాలే ఏకగ్రీవాలను ప్రోత్సహించాయని గుర్తుచేశారు. ఆయారాం-గయారాంలను అరికట్టేందుకు మేయర్, చైర్మన్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో పెట్టామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించి ఆ వర్గాలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు భారీ ఊరట

మొదటి పేజీ తరువాయి)

శ్రీరామ్ కన్ స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా గతంలో సింగిల్ జడ్జి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోర్టు ఆదేశాలను పదేపదే ఉల్లంఘించే అధికారులు చట్టబద్ధమైన పాలనకు ప్రమాదకరమని, అలాంటి వ్యక్తులు బాధ్యతాయుతమైన పదవుల్లో కొనసాగకూడదని సింగిల్ జడ్జి అభిప్రాయపడ్డారు. గత ఐదేళ్లలో 9,290 కోర్టు ధిక్కరణ కేసులు పెండింగ్‌లో ఉండగా, కేవలం ఏడాదిన్నర కాలంలోనే ఒక్క రంగనాథ్‌పైనే 63 కేసులు నమోదు కావడం అసాధారణమని కోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఆయనను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. అయితే, సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రంగనాథ్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, తాజాగా డివిజన్ బెంచ్ ఆ తీర్పును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## సింధు జలాల వివాదం.. నీటిని ఆయుధంగా వాడొద్దన్న పాకిస్థాన్ ప్రధాని

మొదటి పేజీ తరువాయి)

వివాదం మరోసారి చర్చనీయాంశమైంది. మంగళవారం ఈ అంశాన్ని ప్రస్తావించిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ అస్త్రంగా మలుచుకోకూడదని భారత్‌ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ఒప్పందాలను వాటి అసలు స్ఫూర్తికి అనుగుణంగా అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హేగ్‌లోని శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానం సింధు జలాల ఒప్పందం చెల్లుబాటును సమర్థిస్తూ, వివాద పరిష్కార యంత్రాంగం కొనసాగుతుందని తీర్పు వెలువరించిన మరుసటి రోజే షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ న్యాయస్థానం తీర్పును భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. అసలు, ఆ కోర్టు ఏర్పాటే చట్టవిరుద్ధమని, దాని పరిధిని తాము గుర్తించబోమని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటికే స్పష్టం చేసింది. సదరు ట్రైబ్యునల్ విచారణలో భారత్ పాల్గొనలేదని, ఆ తీర్పులు తమ జలవిద్యుత్ ప్రాజెక్టులపై ఎలాంటి ప్రభావం చూపబోవని తేల్చిచెప్పింది. 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. తాజా తీర్పు వెలువడినప్పటికీ, ఈ విషయంలో తన వైఖరిలో ఎలాంటి మార్పు లేదని భారత్ పునరుద్ఘాటించింది. ఇదే ఎస్-సీఓ సదస్సులో ప్రసంగించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఉగ్రవాదంపై పోరాటంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించడం తగదని హెచ్చరించారు. ఉగ్రవాదానికి అందుతున్న నిధులు, నియామకాలు, సురక్షిత స్థావరాలను కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. ఈ పరిణామాలతో భారత్-పాకిస్థాన్ మధ్య ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతల మధ్య సింధు జలాల వివాదం మరోసారి కీలక అంశంగా మారింది.

## కూతురి వ్యాఖ్యల దుమారం: అధిష్ఠానం పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి పయనమైన కొండా సురేఖ

మొదటి పేజీ తరువాయి)

మేరకు ఆమె హస్తిన బాట పట్టారు. ఈ పర్యటనలో భాగంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సురేఖ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అలాగే, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసేందుకు కూడా ఆమె అపాయింట్‌మెంట్ కోరారు. ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిలను ఉద్దేశించి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సొంత పార్టీ ముఖ్యమంత్రిపైనే విమర్శలు గుప్పించడాన్ని తీవ్రంగా పరిగణించిన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ... ఆ వ్యాఖ్యలపై తక్షణమే వివరణ ఇవ్వాలంటూ మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో కమిటీ ఛైర్మన్ మల్లు రవికి ఆమె ఇప్పటికే తన వివరణను సమర్పించారు. కొండా సురేఖ ఇచ్చిన వివరణతో పాటు, వనపర్తి వ్యవహారంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై రూపొందించిన సమగ్ర నివేదికను టీపీసీసీ నేరుగా అధిష్ఠానానికి పంపించింది. అధిష్ఠానం వద్దకు నివేదికలు చేరిన వెంటనే కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు రావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది. క్రమశిక్షణ ఉల్లంఘన అంశంలో కాంగ్రెస్ హైకమాండ్ మంత్రి సురేఖ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోనుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై అభాండాలు వేయడం సరికాదు: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి)

ఖర్చు వివరాలను ఆయన గణాంకాలతో సహా మీడియాకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తన నియోజకవర్గానికి రూ. 17.50 కోట్లు కేటాయించగా, అందులో ఏకంగా 94.1 శాతం నిధులకు (రూ. 16.47 కోట్లు) సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, సీసీ రోడ్ల వంటి ప్రజావసరాల కోసం గత మూడేళ్లలో 627 ప్రతిపాదనలను కలెక్టర్లకు పంపగా, వాటిలో 82.29 శాతం పనులకు ఇప్పటికే ఆమోదం లభించిందన్నారు. అంతేకాకుండా, గతంలో 16వ లోక్‌సభ సభ్యుడిగా ఉన్న బి. వినోద్ కుమార్ ఖర్చు చేయకుండా వదిలేసిన రూ. 2.5 కోట్ల నిధులను కూడా తానే ఉపయోగించినట్లు గుర్తుచేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్రం ఇచ్చే నిధులు చాలడం లేదని, ప్రతి ఏటా ఎంపీ లాడ్స్ కోటాను పెంచాలని ఎంపీలంతా విజ్ఞప్తి చేస్తున్న తరుణంలో ఇలాంటి ఏకపక్ష నివేదికలు ఇవ్వడం అన్యాయమని సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపు నుంచి కలెక్టర్ల ఆమోదం, పనుల అమలు వరకు అనేక దశలు ఉంటాయని... ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ నిధులన్నీ ప్రాసెస్ అయ్యాయని తెలిపారు. ప్రజల విజ్ఞప్తుల కోసం సీఎస్ఆర్ నిధులను కూడా సేకరిస్తున్నామని పేర్కొన్న ఆయన, ఇకనైనా వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని సదరు సంస్థకు హితవు పలికారు.

## పాక్ ప్రధాని ముందే ఉగ్రవాదంపై మోదీ కీలక వ్యాఖ్యలు..!

మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదం ఎవరికీ వ్యూహాత్మక ఆయుధం కారాదని తేల్చి చెప్పారు. కిర్గిజిస్థాన్‌లోని బిష్కెక్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) రౌండ్‌టేబుల్ చర్చలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సహా పలువురు దేశాధినేతలు హాజరయ్యారు. ఉగ్రవాదం విషయంలో ఎలాంటి ద్వంద్వ వైఖరికి అవకాశం ఉండకూడదని మోదీ అన్నారు. ఈ తీవ్రమైన అంశంపై అన్ని దేశాలు ఒకే గొంతుతో మాట్లాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని తమ విధానంలో భాగంగా ఉపయోగించే దేశాలతో పాటు ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు కూడా గట్టి సందేశం ఇవ్వాలని అన్నారు. అంతకుముందు ఎస్‌సీఓ నేతలు అధికారిక గ్రూప్ ఫొటోకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోదీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కొద్దిసేపు మాట్లాడారు. రెండు రోజుల సదస్సు సందర్భంగా మోదీ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. అయితే షీ జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. 26వ ఎస్‌సీఓ సదస్సులో 10 సభ్య దేశాలతో పాటు 15 భాగస్వామ్య దేశాలు, రెండు పరిశీలక దేశాలు పాల్గొంటున్నాయి. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తున్నారు.

# విజయకెరటం
తెలుగు దినపత్రిక

సెప్టెంబర్ । బుధవారం । 2 । 2026




# ప్రజాస్వామ్యం కోసం పోరాటం రాహుల్‌పై కేసులు ఎత్తేయాలి: అయూబ్





**వరంగల్, విజయ కెరటం సెప్టెంబర్ 01:**

ప్రజాస్వామ్య స్వరాన్ని అణచివేయడాన్ని సహించబోమని, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీపై కేసుల నమోదును నిరసిస్తూ టీపీసీసీ ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ నగరంలోని వెంకట్రామ జంక్షన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ప్రజల తరఫున ప్రశ్నిస్తూ, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్నారని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక కేసుల పేరుతో ఆయన గొంతును అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యంపై దాడి అని పేర్కొన్నారు. ప్రశ్నించే హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, కేంద్ర, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు కక్ష సాధింపు ధోరణిని విడనాడి కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ కాంగ్రెస్ పార్టీకి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ సంఘ్ వెంకటరాజ్యం, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్, నల్గొండ రమేష్, పోశాల వెంకన్న, ఈగ దామోదర్, జన్ను అరుణ్‌కర్, సయ్యద్ ఇంతియాజ్, కొమ్ముల సందీప్, మాడుగుల రాజ్‌కుమార్, కొమ్ముల ప్రదీప్, జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎద్దు సత్యంతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా జైల్లో ఖైదీల హక్కుల పై అవగాహన






**నల్లగొండ సెప్టెంబర్ 1 ఉమ్మడి జిల్లా విజయ కెరటం ప్రతినిధి .**

ఖైదీల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయ సేవలు, న్యాయపరమైన హక్కులపై అవగాహన కల్పించేందుకు నల్గొండ జిల్లా జైలులో "ఖైదీల హక్కులపై న్యాయ అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ఐ సి ఎఫ్ ఏ ఐ, లా స్కూల్, ఐ ఎఫ్ హెచ్ ఈ హైదరాబాద్‌కు చెందిన లీగల్ ఎయిడ్ సొసైటీ మరియు నల్గొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నూతన సీనియర్ సివిల్ జడ్జి కమ్ సెక్రటరీ హిమబిందు గొల్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా జిల్లా డి ఎల్ ఎస్ ఏ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా జైలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె ఖైదీలతో నేరుగా మాట్లాడి, వారి న్యాయపరమైన హక్కులు మరియు వారికి అందుబాటులో ఉన్న న్యాయ సహాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హిమబిందు గొల్ల మాట్లాడుతూ, ఖైదీగా ఉన్నప్పటికీ ప్రతి వ్యక్తికి చట్టపరమైన హక్కులు ఉంటాయని, న్యాయం పొందేందుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకూడదని పేర్కొన్నారు. న్యాయ సహాయం అవసరమైన ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు డి ఎల్ ఎస్ ఏ ద్వారా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఖైదీలు తమ కేసుల పరిస్థితి, న్యాయ సహాయం అవసరం వంటి అంశాలపై సంబంధిత న్యాయ సేవల ద్వారా సహాయం పొందాలని సూచించారు. ఖైదీల హక్కుల పరిరక్షణతో పాటు వారిలో చట్టంపై అవగాహన పెంపొందించడం సమాజంలో న్యాయబద్ధతను బలోపేతం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. భీమార్జున్ రెడ్డి పాల్గొన్నారు. నల్గొండ జిల్లా జైలు సూపరింటెండెంట్ ఆనంద రావు కూన మాట్లాడుతూ, ఖైదీలలో న్యాయ అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. జైలులో ఖైదీల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇక్ఫాయ్ లా స్కూల్ డీన్ ప్రొఫెసర్ వై. ప్రతాప్ రెడ్డి స్వాగత ప్రసంగం అందించగా, లీగల్ ఎయిడ్ సొసైటీ కోఆర్డినేటర్ డా. ఎస్. కన్నన్ కృతజ్ఞతలు తెలిపారు. జైలర్లు బాలకృష్ణ , అచ్చయ్య సిబ్బంది వెంకటేశ్వర్లు, జనార్ధన్, గడ్డికొప్పుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఖైదీలకు న్యాయ హక్కులపై అవగాహన కల్పించడం, అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.

# మంత్రి క్యాంప్ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**నల్లగొండ సెప్టెంబర్ 1 విజయ కెరటం ప్రతినిధి**


మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారు మాట్లాడారు. ప్రజాస్వామ్య బద్దంగా నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు చిల్లర నాయకుడు "బిజెపిలో విలువలు కలిగిన నాయకులు ఎంతో మంది ఉన్నారు. ఇలాంటి చిల్లర కాని వలన ఆ పార్టీకి ఎలాంటి ప్రయోజనం ఉండదు నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి ఇంటికి వచ్చి దాడి చేస్తే మేము ఊరుకుంటామా! తగిన బుద్ధి చెప్తాం ఇక్కడ బిజెపి-బీఆర్ఎస్ ఒక్కటే సంస్కారహీనంగా , విలువలు మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు తమ్ముని కార్పోరేటర్ కూడా గెలిపించుకోలేని చిల్లర గాళ్లు కూడా సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి పిచ్చి లేసినట్లుగా ప్రవర్తిస్తున్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి దాడికి ప్రతిదాడి ఎప్పుడైనా ఉంటుందని నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి బిజెపి శ్రేణులను తీవ్రంగా హెచ్చరించారు. మంత్రిగారి ఇంటిపై దాడి చేసి బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి కార్యాలయంలో దాక్కుంటున్నాడు. దమ్ముంటే బయటికి రావాలని సవాల్ చేశారు మంత్రి ఇంటిపై దాడి చేసి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకుంటామా! ప్రతిదాడి తీవ్రంగా ఉంటుందన్నారు మేము ఎప్పుడైనా విలువలకు కట్టుబడి నిరసనలు తెలిపాము నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది.. కానీ ఈ విధంగా కాదు బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి చిల్లర గాడు అతనికి తగిన బుద్ధి చెప్పే వరకు వదిలిపెట్టం అతని తల్లిపై దాడి చేసినట్లు అబద్ధపు ప్రచారం చేస్తున్నారు చిల్లర పనులు చేస్తూ ఎప్పుడు సోషల్ మీడియాలో, పత్రికలలో రావాలని చూస్తున్నాడు అదేవిధంగా విలువలు మర్చి టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నాడుమమ్మల్ని ఎవరైనా రెచ్చగొడితే ఊరుకునే ప్రసక్తే లేదు నల్గొండ మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పరామర్శల పేరుతో నల్లగొండకు వస్తే నల్లగొండ పోలిమేర నుంచి అడ్డుకొని తరిమి కొడతాం ప్రశాంతంగా ఉన్న నల్లగొండను రాజకీయ లబ్ధి కోసం కోసం రెచ్చగొడుతున్నారు మా సహనాన్ని చేతగానితనంగా భావిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి వారిని ఎక్కడ తిరగకుండా చేస్తాం ఈ విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కార్పొరేటర్లు బొజ్జ శంకర్, అల్లి సుభాష్ యాదవ్, సమద్, ఇబ్రహీం, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజుతో పాటు పలువురు కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# హంటర్ రోడ్డులో ట్రాఫిక్ కట్టడి!

- విద్యార్థుల భద్రతే లక్ష్యం.. మీడియన్ కటింగ్ తాత్కాలిక మూసివేత

**వరంగల్ విజయ కెరటం సెప్టెంబర్ 01 :**



విద్యార్థులు, వాహనదారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, హంటర్ రోడ్డులో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ప్రయోగాత్మకంగా మీడియన్ కటింగ్‌ను మూసివేస్తున్నామని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. వాహనదారులు ఈ మార్పును గమనించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. అదాలత్ జంక్షన్ నుంచి నీలిమ జంక్షన్ వరకు హంటర్ రోడ్డులో పలు పాఠశాలలు, కళాశాలలు ఉండటంతో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాల ముప్పును తగ్గించడంతో పాటు విద్యార్థుల సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్, పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఆర్అండ్‌బీ శాఖ అధికారులతో కలిసి హంటర్ రోడ్డును పరిశీలించారు. రహదారిపై వాహనాల రాకపోకలు, విద్యార్థుల ప్రయాణ పరిస్థితులను పరిశీలించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. పరిశీలన అనంతరం న్యూ సైన్స్ కాలేజ్‌కు కొంత దూరంలో ఉన్న మీడియన్ కటింగ్‌ను తాత్కాలికంగా, ప్రయోగాత్మక ప్రాతిపదికన మూసివేయాలని నిర్ణయించారు. ఈ చర్యతో అనవసర యూటర్న్‌లు, ట్రాఫిక్ అంతరాయాలు తగ్గడంతో పాటు ప్రమాదాల నివారణకు మరింత భద్రత కల్పించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

మీడియన్ కటింగ్ మూసివేత నేపథ్యంలో వాహనదారులు మారిన ట్రాఫిక్ విధానాన్ని గమనించి, పోలీసుల సూచనలకు అనుగుణంగా ప్రయాణించాలని ఏసీపీ సత్యనారాయణ సూచించారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో వేగ నియంత్రణ పాటిస్తూ విద్యార్థులు, పాదచారుల భద్రతకు సహకరించాలని కోరారు. రోడ్డు భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు సహకరించాలని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు.

# రాహుల్‌గాంధీపై పెట్టిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే తొలగించాలి

**సూర్యాపేట టౌన్ మేజర్ న్యూస్**

సూర్యాపేట: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై దురుద్దేశపూర్వకంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన ఘటనపై రాహుల్‌గాంధీ ఉత్తరాఖండ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారని తెలిపారు. దళిత నేతగా, పలుమార్లు పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన ఖర్గేను అవమానించడాన్ని ప్రశ్నించినందుకు రాహుల్‌గాంధీపై బీజేపీ పాలిత రాష్ట్రంలో అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అమానుషమన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించే గొంతుకలను అణచివేసే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల్లో ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్‌గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ తొలగించకపోతే సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన మొహమ్మద్ అలీ

**నల్లగొండ సెప్టెంబర్ 1 విజయ కెరటం ప్రతినిధి:**



జిల్లా కేంద్రంలోని ఎస్బీఆర్ గార్డెన్‌లో నిర్వహించిన జంజీ యువతతో ముఖాముఖి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అలీ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్సీ మల్లన్న దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను మండలిలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని మొహమ్మద్ అలీ కోరారు. సమస్యలను సానుకూలంగా పరిశీలించి తన వంతు కృషి చేస్తానని మల్లన్న హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# రాహుల్‌గాంధీపై పెట్టిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే తొలగించాలి

## డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య

**సూర్యాపేట (విజయ కెరటం స్టేట్ బ్యూరో గౌస్)**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై దురుద్దేశపూర్వకంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన ఘటనపై రాహుల్‌గాంధీ ఉత్తరాఖండ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారని తెలిపారు. దళిత నేతగా, పలుమార్లు పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన ఖర్గేను అవమానించడాన్ని ప్రశ్నించినందుకు రాహుల్‌గాంధీపై బీజేపీ పాలిత రాష్ట్రంలో అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అమానుషమన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించే గొంతుకలను అణచివేసే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల్లో ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్‌గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ తొలగించకపోతే సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



విజయకెరటం
తెలుగు దినపత్రిక

## సైబర్ మోసాల బారిన పడ్డ బాధితులకు అండగా పోలీస్: జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**నలగొండ సెప్టెంబర్ 1 విజయ కెరటం ప్రతినిధి**




సైబర్ వారియర్ సిబ్బంది ఒకరోజు శిక్షణ, జిల్లా ఎస్పీ ప్రత్యేక సమీక్ష బాధితులకు తక్షణ సహాయం అందించి, పోగొట్టుకున్న డబ్బు రికవరీ చేయడమే లక్ష్యం జిల్లా లోని పోలీస్ స్టేషన్ ల నందు పని చేస్తున్న పోలీస్ సైబర్ వారియర్ సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రత్యేక శిక్షణా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు తక్షణ న్యాయం అందించడంపై సైబర్ వారియర్స్ కు సలహాలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో సైబర్ మోసాలు నియంత్రణ, రిఫండ్ చేయడంలో జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా సైబర్ సెక్యూరిటీ వింగ్ పని చేస్తుంది అన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులకు పోలీసులు తక్షణ సహాయం అందించి, వారికి పోలీస్ అండగా ఉంటుందని, పోగొట్టుకున్న డబ్బును త్వరగా రికవరీ చేసి బాధితులకు అందేలా సైబర్ వారియర్స్ వేగంగా కృషి చేస్తున్నారు అని తెలిపినారు. సైబర్ వారియర్ పోలీసు సిబ్బంది బాధితుల పిర్యాదుల పై స్పందించి కేసులు నమోదు చేయడం, నిందితుల, బాధితుల అకౌంట్స్ ను రికార్డు చేయడం, లింక్ లు నమోదు చేయాలని సూచించారు. బ్యాంక్ అధికారులు, కోర్టు అధికారులతో సమన్వయంగా పని చేసి త్వరగా ఉత్తర్వులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఆన్లైన్ పెట్టుబడులు అంతా ట్రాష్ అని ప్రజలుంగ్రహించాలి, ఆన్లైన్ పెట్టుబడులకు ఎలాంటి రక్షణ ఉండదు. తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో ఎక్కువ లాభం వస్తుందనేది పూర్తిగా అవాస్తవం అన్నారు, అలాంటి వెబ్‌సైట్లు, యాప్‌లు అన్నీ నకిలీవి (ట్రాష్) అని ప్రజలు గ్రహించాలి అని కోరారు. ప్రజలు ఎవరూ కూడా ఆన్లైన్ పెట్టుబడి గేమ్స్ ఆడవద్దు. అత్యాశకు పోయి రక్షణ లేని ఆన్లైన్ మార్గాలలో పెట్టుబడులు పెట్టకూడదు అని సూచించారు. ఇలాంటి మార్గాల్లో సైబర్ మోసగాళ్ళు ప్రజల డబ్బును దొంగిస్తున్నారు అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను, వారి చుట్టుప్రక్కల వారిని అప్రమత్తం చేయడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇందుకోసం పోలీస్ సైబర్ వారియర్స్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను చైతన్యపరచాలని, ప్రజలకు అత్యాశ, భయం, లోపాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.అత్యాశకు పోయి అనుమానాస్పదంగా ఆన్లైన్ వ్యాపారాలు నిర్వహించి, సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బులు పొందిన వారిపై 'ఆపరేషన్ క్రాక్‌డౌన్' ద్వారా కేసులు నమోదు చేశాము. ఇలాంటి అక్రమ వ్యాపారాలు నిర్వహించే వారు జాగ్రత్తగా ఉండాలి. డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదు అని ప్రజలు గ్రహించాలి. అత్యాశ కు పోయి వ్యక్తిగత వివరాలు అపరిచితులు ఇవ్వొద్దు, ఓటిపి, పిన్ వివరాలు తెలపవద్దు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బీ డిఎస్పీ రవి, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ..., సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సైబర్ వారియర్ సిబ్బంది ఉన్నారు.

## సైబర్ మోసాల బాధితులకు అండగా




**జిల్లా ఎస్పీ నరసింహ**

**సూర్యాపేట (విజయ కెరటం స్టేట్ బ్యూరో గౌస్)**

సైబర్ వారియర్ సిబ్బంది ఒకరోజు శిక్షణ, జిల్లా ఎస్పీ ప్రత్యేక సమీక్ష బాధితులకు తక్షణ సహాయం అందించి, పోగొట్టుకున్న డబ్బు రికవరీ చేయడమే లక్ష్యం జిల్లా లోని పోలీస్ స్టేషన్ ల నందు పని చేస్తున్న పోలీస్ సైబర్ వారియర్ సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రత్యేక శిక్షణా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు తక్షణ న్యాయం అందించడంపై సైబర్ వారియర్స్ కు సలహాలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో సైబర్ మోసాలు నియంత్రణ, రిఫండ్ చేయడంలో జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా సైబర్ సెక్యూరిటీ వింగ్ పని చేస్తుంది అన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులకు పోలీసులు తక్షణ సహాయం అందించి, వారికి పోలీస్ అండగా ఉంటుందని, పోగొట్టుకున్న డబ్బును త్వరగా రికవరీ చేసి బాధితులకు అందేలా సైబర్ వారియర్స్ వేగంగా కృషి చేస్తున్నారు అని తెలిపినారు. సైబర్ వారియర్ పోలీసు సిబ్బంది బాధితుల పిర్యాదుల పై స్పందించి కేసులు నమోదు చేయడం, నిందితుల, బాధితుల అకౌంట్స్ ను రికార్డు చేయడం, లింక్ లు నమోదు చేయాలని సూచించారు. బ్యాంక్ అధికారులు, కోర్టు అధికారులతో సమన్వయంగా పని చేసి త్వరగా ఉత్తర్వులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఆన్లైన్ పెట్టుబడులు అంతా ట్రాష్ అని ప్రజలుంగ్రహించాలి, ఆన్లైన్ పెట్టుబడులకు ఎలాంటి రక్షణ ఉండదు. తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో ఎక్కువ లాభం వస్తుందనేది పూర్తిగా అవాస్తవం అన్నారు, అలాంటి వెబ్‌సైట్లు, యాప్‌లు అన్నీ నకిలీవి (ట్రాష్) అని ప్రజలు గ్రహించాలి అని కోరారు. ప్రజలు ఎవరూ కూడా ఆన్లైన్ పెట్టుబడి గేమ్స్ ఆడవద్దు. అత్యాశకు పోయి రక్షణ లేని ఆన్లైన్ మార్గాలలో పెట్టుబడులు పెట్టకూడదు అని సూచించారు. ఇలాంటి మార్గాల్లో సైబర్ మోసగాళ్ళు ప్రజల డబ్బును దొంగిస్తున్నారు అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను, వారి చుట్టుప్రక్కల వారిని అప్రమత్తం చేయడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇందుకోసం పోలీస్ సైబర్ వారియర్స్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను చైతన్యపరచాలని, ప్రజలకు అత్యాశ, భయం, లోపాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.అత్యాశకు పోయి అనుమానాస్పదంగా ఆన్లైన్ వ్యాపారాలు నిర్వహించి, సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బులు పొందిన వారిపై 'ఆపరేషన్ క్రాక్‌డౌన్' ద్వారా కేసులు నమోదు చేశాము. ఇలాంటి అక్రమ వ్యాపారాలు నిర్వహించే వారు జాగ్రత్తగా ఉండాలి. డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదు అని ప్రజలు గ్రహించాలి. అత్యాశ కు పోయి వ్యక్తిగత వివరాలు అపరిచితులు ఇవ్వొద్దు, ఓటిపి, పిన్ వివరాలు తెలపవద్దు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బీ డిఎస్పీ రవి, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సైబర్ వారియర్ సిబ్బంది ఉన్నారు.

# మేయర్ బుర్రి చైతన్యకు పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ





**నల్లగొండ సెప్టెంబర్ 1 విజయ కెరటం ప్రతినిధి,,**


మంత్రి క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నల్లగొండ:

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడు నిర్వహించారు మంగళవారం నల్గొండలోని శ్రీనగర్ కాలనీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేయగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు మేయర్ కు పూలబొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి వారి కుటుంబమంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్,నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి,మారగోని నవీన్ గౌడ్, సమద్, అల్లి మల్లికార్జున్ యాదవ్, ఖయ్యూం బేగ్, ఆలకుంట్ల నాగరాజు, ఇంతియాజ్, పాలకుంట్ల నాగరత్నం రాజు, రేగట్టే లింగస్వామి గౌడ్, ఇబ్రహీం, గుండెబోయిన పుష్పలత వెంకన్న యాదవ్, ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, మామిడి కార్తీక్, ఇర్ఫాన్, వజ్జ రమేష్ యాదవ్, అల్లి మల్లికార్జున్ యాదవ్, పాలకూరి సుమలత సంతోష్, ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య, నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, సంకు ధనలక్ష్మి, పాదం అనిల్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, వంగాల అనిల్ రెడ్డి, కంచర్ల ఆనంద్ రెడ్డి, పెరిక చిట్టి తో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని మేయర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు


# 28వ డివిజన్ లో ఘనంగా మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**నల్లగొండ సెప్టెంబర్ 1 విజయ కెరటం ప్రతినిధి**

శివాలయంలో మేయర్ దంపతుల ప్రత్యేక పూజలు కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ పేదలకు కళ్లద్దాల పంపిణీ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ లో నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు మంగళవారం డివిజన్ లో ఒంటి స్తంభం వద్ద శివాలయంలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్థానిక కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా డివిజన్ లోని అర్హులైన, అవసరం ఉన్న పేదలకు మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కళ్లద్దాలను పంపిణీ చేశారు 28వ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని మేయర్ తెలిపారు తన పుట్టినరోజు సందర్భంగా డివిజన్లోని పేదలకు కళ్లద్దాలు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లును అభినందించారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నాయకులు, స్థానిక నాయకులు జెల్లా సత్తయ్య, దాసోజు వాసు, జి.లోహిత్, ఎండి నజర్ భాయ్, జి. పవన్, భాగ్యలక్ష్మి, మండల జ్యోతి ,ఉడత సత్యవతి, అశోక్, నాగరాజు ,సురేష్, గౌడ్, బషీర్, షఫీక్, చెన్నగోని వెంకన్న ,ప్రేమ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published Edited and Owned by MAKSOOD AHAMED MOHAMED,H.No. 5-8-222/1, Shams Nagar, BTS Nalgonda - 508 001 (Telangana State) Printed at Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA 508 001, (Telangana State), Published From: Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA - 508 001 (A.P.), Editor: MAKSOOD AHAMED MOHAMED Cell: 9908408528